genesis•Burson•Marsteller

| Publication: Andhra Jyothi |
|---|
| Edition: Hyderabad |
| Circulation: 60000 |
| Date: 25/10/07 |

# బ్రాండెడ్ ఉత్పత్తులపై ఆగ్రోటెక్ దృష్టి

## మరిన్ని కొత్త ఉత్పత్తులు

హైదరాబాద్, అక్టోబర్24: వంటనూనెలు, బ్రాండెడ్ ఫుడ్స్ రంగంలోవున్న ఆగ్రో టెక్ ఫుడ్స్ లిమిటెడ్ తన వ్యాపార విస్తరణలో భాగంగా మరి కొన్ని బ్రాండెడ్ ఫుడ్స్‌ను మార్కెట్‌లోకి ప్రవేశపెడుతోంది. సన్‌డ్రాప్, రథ్ బ్రాండ్ల వంటనూనెలు, ఏక్ట్-2 క్రిస్టల్ పేరుతో పాప్ కార్న్‌ను మార్కెట్‌లోకి ప్రవేశపెట్టిన ఆగ్రోటెక్ అమెరికాకు చెందిన తన మాతృసంస్థ కాన్ ఆగ్రో ఫుడ్స్ వ్యాపా ర వ్యూహాలకు అనుగుణంగా వంటనూనెలు వంటి సరుకుల హోల్ సేల్‌ట్రేడిం గ్, కమోడిటీ ట్రేడింగ్ నుంచి క్రమేపి వైదొలగి బ్రాండెడ్ ఉత్పత్తుల వ్యాపారా నికి అధిక ప్రాధాన్యమివ్వనుంది. ఇందులో భాగంగానే బ్రాండెడ్ ఉత్పత్తుల ప్రచారానికి మార్కెటింగ్‌కు అత్యధిక ప్రాధాన్యమిస్తూ ఇందుకుగాను నిధుల కేటాయింపును గణనీయంగా పెంచినట్లు ఆగ్రోటెక్ ఫుడ్స్ ప్రెసిడెంట్, సిఇఒ ఉత్పల్ సేన్ గుప్తా విలేకరులకు తెలియజేశారు. ప్రజల మారుతున్న జీవన శైలికి అనుగుణంగా బ్రాండెడ్ ఉత్పత్తుల మార్కెటింగ్‌కు అధిక ప్రాధాన్యమిస్తు న్నట్లు ఆయన తెలిపారు. మార్కెట్‌లోకి మరిన్ని కొత్త బ్రాండెడ్ ఫుడ్స్‌ను ప్రవేశ పెడుతున్నామని, ఇందులో భాగంగా రెండు కొత్త ఫుడ్ ప్రొడక్ట్స్‌ను దేశంలో మొదటిసారిగా హైదరాబాద్ మార్కెట్‌లో ఇటీవల ప్రవేశపెట్టినట్లు గుప్త తెలి పారు. హంట్స్ స్నాక్ ప్యాక్ పేరుతో పుడ్డింగ్‌ను, స్విస్ మిస్ బ్రాండ్ నేమ్‌తో మిల్క్ చాక్లెట్‌ను హైదరాబాద్ మార్కెట్‌లో ప్రవేశపెట్టినట్లు ఆగ్రోటెక్ ఫుడ్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సచిన్ గోపాల్ తెలియజేశారు. రానున్న కాలంలో మరిన్ని బ్రాండెడ్ ఉత్పత్తులను ప్రవేశపెట్టే ఉద్దేశంలో వున్నట్లు ఆయన తెలిపారు.

Agro Tech Foods Limited

**పెరిగిన లాభాలు**

ఆగ్రో టెక్ ఫుడ్స్ ఈ ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికానికి 252.5కోట్ల రూపాయల టర్నోవర్‌పై3.7కోట్ల రూపాయల నికర లాభాన్ని ప్రకటించింది. గత ఆర్థికసంవత్సరం ఇదేకాలానికి 282కోట్ల రూపా యల టర్నోవర్‌పై 2.9కోట్ల రూపాయల నికరలాభాన్ని ఆర్జించింది. బ్రాండెడ్ గూడ్స్ విక్రయాల ద్వారా లభించిన ఆదాయం గణనీయంగా పెరగటంతో నిర్వహణ లాభం గత ఆర్థిక సంవత్సరం ద్వితీయ త్రైమాసికానికి 10.1 శాతం వుండగా ఈ ఆర్థిక సంవత్సరంలో ద్వితీయ త్రైమాసికానికి 13.2శాతం లభించింది.